క్లుప్తంగా

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎంపీడీఓ



నర్సాపూర్ రూరల్: నత్నయ్యపల్లిలో పండ్లు, పూల మొక్కల పంపిణీ

నర్సాపూర్ రూరల్: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నర్సాపూర్ ఎంపీడీఓ మధులత గ్రామస్తులకు సూచించారు. గురువారం మండలంలోని నారాయణపూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంతో పాటు పలు విధుల్లో పర్యటించి ప్రస్తుత వర్షాకాలంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు, ఈగలు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అనంతరం పల్లె ప్రకృతి వనం, నర్సరీ సందర్శించి ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ కార్యదర్శి, ఆశ, ఏఎన్ఎం లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ వైద్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

నర్సాపూర్ రూరల్: మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గుణాల పోచన్న గ్రామస్తులను కోరారు. గురువారం అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ పండ్లు, పూల మొక్కలు పంపిణీ చేశారు.

జోరుగా పాంపండ్ పనులు



ధర్మాసాగర్‌లో పాంపండ్ పనులకు పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): పాంపండ్ (పంటకుంట) నిర్మించుకొని వర్షం నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండలంలోని ధర్మాసాగర్‌లో రైతు గోవర్ధన్ పొలంలో పాంపండ్ పనులను ప్రారంభించారు. అన్ని గ్రామాల్లో వనమహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ పుణ్యదాస్, పంచాయతీ కార్యదర్శి నరహరి, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం, యాదవరెడ్డి, కూలీలు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల్లో ఈజీఎస్ ఆధ్వర్యంలో ఫాంపండ్ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో వర్షపునీరు భూమిలోకి చేరేందుకు అనువైన ప్రదేశాలలో పాంపండ్ పనులను నిర్వహిస్తున్నారు. ఆయిల్‌పామ్ తోటలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఈజీఎస్ ఏపీఓ నవాజుద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో టీఏలు మోహన్, స్వాతి, వినోద, గ్రామ కార్యదర్శులు వెంకట్రాములు పరిశీలించారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

నర్సాపూర్: అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలను గురువారం బీఆర్ఎస్ నాయకులు ఖండిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీగా బస్టాండుకు చేరుకొని అక్కడ రాస్తారోకో చేశారు. ర్యాలీ, రాస్తారోకోలో నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన పార్టీ శాఖల అధ్యక్షులు, నాయకులు చంద్రాగౌడ్, అశోక్‌గౌడ్, మన్సూర్, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, సత్యంగౌడ్, నయిం, రామాగౌడ్, రమణగౌడ్, బబియా, మంజుల, మేఘమాల, భిక్షపతి, సూరారంనర్సింలు, యాదాగౌడ్, షేక్‌హుస్సేన్, కుర్మశ్రీశైలం, వేరేశం, ప్రవీణ్‌కుమార్, సేనాపతి పాల్గొన్నారు.

బస్సులో రూ.50 వేలు చోరీ

పెద్దశంకరంపేట(మెదక్): సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం నాగధర్‌కు చెందిన చాకలి మల్లయ్య గురువారం ఆర్టీసీ బస్సులో రూ.50 వేల నగదు పాగొట్టుకున్నాడు. బాధితుడి కథనం మేరకు.. మల్లయ్య గురువారం సాయంత్రం నాగధర్ నుంచి హైదరాబాద్ వెళ్తూ మార్గమధ్యలో పెద్దశంకరంపేట ఆర్టీసీ బస్టాండ్‌లో దిగి సంగారెడ్డి బస్సు ఎక్కాడు. అల్లాదుర్గం వెళ్లే సరికి తన దగ్గర ఉన్న రూ.50 వేల నగదు కనిపించలేవు. దీంతో బాధితుడు పేట ఠాణాలో ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతీ విద్యార్థి కనీస సామర్థ్యాలు సాధించాలి

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రతీ విద్యార్థి కనీస సామర్థ్యాలు చదవడం, రాయడం, గుణితాలు సాధించేలా ఉపాధ్యాయులు విద్య బోధన చేయాలని ఎంఈఓ బుచ్చానాయక్ తెలిపారు. గురువారం కౌడిపల్లిలో మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు న్యాస్ (నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) కార్యక్రమంపై రెండోరోజు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ హాజరై మాటాడారు. అనంతరం రిసోర్స్‌పర్సన్లు రమేశ్, ఎశెందర్‌రెడ్డి, మహిపాల్, నవాజ్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

అమ్మపాలే బిడ్డకు అమృతం

జిల్లా వ్యాప్తంగా గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్లు మాట్లాడుతూ.. అమ్మపాలే పుట్టిన బిడ్డకు అమృతమని పేర్కొన్నారు. తల్లిపాలలో రోగనిరోధక శక్తితో పాటు పోషకాలుంటాయని తెలిపారు. ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీ చేశారు.

ఆడపిల్లను చదివించాలని జిల్లా మిషన్ శక్తి స్పెషలిస్ట్ కవిత అన్నారు. మండలంలోని సాలోజిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తల్లిపాలపై అవగాహన కల్పించారు.



పాపన్నపేట(మెదక్): బాచారంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల



టేక్మాల్(మెదక్): సాలోజిపల్లిలో..



కౌడిపల్లిలో ..



నిజాంపేటలో..



చిలప్‌చెడ్‌లో..



కౌడిపల్లి(నర్సాపూర్): తిమ్మాపూర్‌లో ..



పెద్దశంకరంపేటలో..

సమయపాలన తప్పనిసరి : నీలకంఠం

కొల్చారం(నర్సాపూర్): పాఠశాలకు హాజరయ్యే ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరి పాటించాలని మండల విద్యాధికారి నీలకంఠం సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే-2024లో విద్యార్థుల యొక్క మెరుగైన ఫలితాల కోసం మండలంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులందరికీ రెండు రోజుల శిక్షణ ఇచ్చారు. చివరి రోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి సందర్శించారు. కార్యక్రమంలోకి మండల నోడల్ అధికారి సత్యనారాయణ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీధర్, రిసోర్స్ పర్సన్‌లు సత్యనారాయణ, కరుణాకర్, శ్రీరామ్, ఏగొండ, మండల, కాంప్లెక్స్ సిబ్బంది సంపత్ కుమార్, రాజశేఖర్, సాయి రాములు, శ్రీనివాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ నీలకంఠం

ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌గా ఖమర్ సుల్తాన



కౌడిపల్లి(నర్సాపూర్): ఐసీడీఎస్ కౌడిపల్లి సెక్టార్ సూపర్‌వైజర్‌గా ఖమర్ సుల్తాన నియామకమయ్యారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన శశికళ ఐసీడీఎస్ మెదక్ ప్రాజెక్టర్‌కు బదిలీ అయ్యారు. కాగా నర్సాపూర్ మండలం నుంచి కౌడిపల్లికి ఖమర్ సుల్తాన వచ్చి బాధ్యతలకు చేపట్టారు.

వర్షంతో హరిచంద్ తండాలో కూలిన ఇల్లు



కౌడిపల్లి(నర్సాపూర్): వర్షంతో పెంకుటిళ్లు పాక్షికంగా కూలింది. కాగా ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. మండలంలోని హరిచంద్ తండాలో లకావత్ నరేందర్ పెంకుటిల్లు గత వారం రోజులుగా కురుస్తున్న ముసురు వర్షంతో బుధవారం రాత్రి కూలినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా



మెదక్‌జోన్: పూజలు చేస్తున్న మైనంపల్లి హన్మంతరావు దంపతులు

మెదక్‌జోన్: పట్టణంలో బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో లలితా అమ్మవారికి మైనంపల్లి హన్మంతరావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కాంగ్రెస్ నాయకులు గూడూరి ఆంజనేయులు, మధుసుదన్‌రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ కార్యకర్తల భవిష్యత్‌కు తాను అండగా ఉంటానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సోమేశ్వరాలయంలో మైనంపల్లి హన్మంతరావు, వాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ ఎంపీపీలు అరుణప్రభాకర్, పండరిగౌడ్, గోపాల్‌రెడ్డి, శ్రీమన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజిరెడ్డి, రంగారావు, యాదవరావు, మనోజ్, నాయకులు మోహన్‌నాయక్, రాజిసింగ్, స్వామినాయక్, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి ఒక రోజు వేతనం కట్

- సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ: జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం

సాక్షి ఎఫెక్ట్..

అల్లాదుర్గం(మెదక్): వైద్యం కోసం పడిగాపులు అనే శీర్షికతో గురువారం సాక్షి దినపత్రికలో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం గడిపెద్దాపూర్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధులపై నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సక్రమంగా విధులు నిర్వహిస్తే ఉండండి.. లేకుంటే వెళ్లిపోండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విధులకు సమయానికి హాజరు కాని డాక్టర్, పార్మాసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, ఇతర సిబ్బందికి ఒక రోజు వేతనం కట్ చేస్తున్నట్లు చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహారించిన సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేస్తామన్నారు. ఎందుకు ఆలస్యం అయ్యిందో సరైన సమాధానం ఇవ్వాలన్నారు. ఇకపై విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



గడిపెద్దాపూర్ ఆరోగ్య కేంద్రం తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీరాం

వర్గీకరణ తీర్పుపై హర్షం



రామాయంపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు



మెదక్ మున్సిపాలిటీ: ఎమ్మార్పీఎస్ నాయకుల సంబురాలు

జిల్లా వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్ సుప్రీం తీర్పు నేపథ్యంలో గురువారం ఢిల్లీలో మందకృష్ణ మాదిగను కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపామని వివరించారు.



నర్సాపూర్: హర్షం వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్

కౌడిపల్లి(నర్సాపూర్): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ సత్తా చాటాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ తెలిపారు. గురువారం కౌడిపల్లిలో మండల బీజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు, తండాల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాకేశ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ నాయకులు కృష్ణ, కొండల్, మోమిన్, సతీష్, ఆంజనేయులు, నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజేందర్

గృహజ్యోతికి దరఖాస్తు చేసుకోండి

- జిల్లా విద్యుత్ అధికారి ఎస్ఈ జానకీ రాములు

మనోహరాబాద్(తూప్రాన్): గృహజ్యోతి రాని వారు, అర్హులైన వారు సంబంధిత విద్యుత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యుత్ అధికారి ఎస్ఈ జానకీ రాములు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన పర్యటించి విద్యుత్ సమస్యలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీరో బిల్, గృహజ్యోతి, తదితర అంశాలపై చర్చించారు. విద్యుత్ సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి గృహజ్యోతి కల్పిస్తుందన్నారు. రానీ వారు తమ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, విద్యుత్ బిల్‌లను కలిపి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీరి వెంట డీఈ రాజేందర్, తూప్రాన్ ఏడీఈ రాజమల్లయ్య , ఏఈ కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఈ జానకీరాములు

సంక్షిప్త వార్తలు

◆ అర్హులైకు రుణమాఫీ చేయాలి

మెదక్‌జోన్: అర్హులైన రైతులకు రుణమాఫి సకాలంలో అందించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గం సమావేశం నిర్వహించారు. సమావేశంలో వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

◆ రామాయంపేట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా హిమజ్యోతి

రామాయంపేట(మెదక్): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా హిమజ్యోతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన కృష్ణారెడ్డి చేగుంట కళాశాలకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హైదరాబాద్‌లోని నాంపల్లిలో కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న హిమజ్యోతిని రామాయంపేట బదిలీ చేశారు.

◆ ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత

రామాయంపేట (మెదక్): పట్టణంలోని దళితవాడలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబంధు ప్రతినిధులు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సాగర్, కార్యదర్శి శ్రీనివాసరావు, డీసీ దామోదర్‌రావు, పాఠశాల హెచ్ఎం రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయురాలు అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

◆ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నిజాంపేట(మెదక్): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడంపై మండల కేంద్రంలో ఎస్సీలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఎస్సీ కులస్తులు అంబేడ్కర్, సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రావు చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో లింగంగౌడ్, పంజా మహేందర్, శ్రీనివాస్, మధుసుదన్‌రెడ్డి, నరేష్, ఆశీర్వద్, స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో....

మండలంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సత్యానారాయణ, సుధాకర్, గంగారాం, నర్సింలు, కాకి రాజయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

◆ దేవులపల్లిలో వైద్యశిబిరం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని దేవులపల్లిలో వైద్యశిబిరం కొనసాగుతోంది. మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది గ్రామస్తులకు చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, వైద్యసిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ హలో మాల చలో ఢిల్లీ

నిజాంపేట(మెదక్): హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం ఆగస్టు 7, 8, 9 తేదీల్లో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో దీక్షలు ఉన్నందున, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ వద్ద జాతీయ మాల మహానాడు కరపత్రాన్ని విడుదల చేశారు.కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి బాబు, ఉపాధ్యక్షుడు ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

◆ పేట కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ

పెద్దశంకరంపేట(మెదక్): పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అవనీష్ రెడ్డి బదిలీ అయ్యారు. నూతన ప్రిన్సిపాల్‌గా హైదరాబాద్ విద్యానగర్ నుంచి శోభారాణి గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

◆ రహదారి నిబంధనలు పాటించాలి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రతీ ఒక్కరు రహదారి నిబంధనలు తప్పకుండా పాటించాలని అల్లాదుర్గం సీఐ రేణుకా రెడ్డి అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో వాహన యజమానులకు అవగాహన కల్పించారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలను వినియోగించొద్దని, హెల్మెట్ ప్రయాణం చేయాలని, సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ శంకర్ తదితరులున్నారు.

◆ సీఎం దిష్టిబొమ్మ దహనం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని అంసాన్‌పల్లిలో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

◆ అనుచిత వ్యాఖ్యలు సరికాదు

టేక్మాల్(మెదక్): సీఎం రేవంత్‌రెడ్డి మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప తెలిపారు.

◆ నేడు ఎస్టీ గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

కౌడిపల్లి(నర్సాపూర్): ఈనెల 2న మండల కేంద్రం కౌడిపల్లిలోని ఎస్టీ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని ప్రిన్సిపాల్ ఫణికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఎస్టీ విద్యార్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఈనెల 2న ఉదయం 9గంటలకు హాజరు కావాలని చెప్పారు.

◆ రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నర్సాపూర్: రైతు బీమా కోసం దరఖాస్తు చేసేందుకు ఆగస్టు 5వరకు అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారి దీపిక తెలిపారు. దరఖాస్తు చేయడానికి పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లు సంబంధిత దరఖాస్తు ఫారంతో జత చేసి వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలని దీపిక కోరారు.

◆ వైభవంగా బోనాల సంబురం

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ఆరెగూడెం గ్రామంలో గ్రామదేవతల బోనాల ఉత్సవాలు నిర్వహించారు. భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో నాయకులు నరేందర్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, మల్లేశం, సుధాకర్‌గౌడ్, కుస్తి శేఖర్, కుమార్, నర్సింలు, బాలమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ ఉపాధ్యాయులకు అవగాహన

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు కాళ్ళకల్ స్కూల్ కాంప్లెక్స్‌లో గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోధాన అంశాలపై, పఠనం, రీడింగ్ తదితర అంశాలపై నోడల్ అధికారి మల్లేశం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం నర్సింగం, రీసోర్స్ పర్సన్ నాగరాజు, అరవింద, విజేత, పలు గ్రామల ఉపాధ్యాయులు

◆ నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

వెల్దుర్తి(తూప్రాన్): నకిలీ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి హెచ్చరించారు. మండల కేంద్రం మాసాయిపేటలోని ఫర్టిలైజర్ దుకాణాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, స్టాక్ పరిశీలించారు.

◆ యూపీ కూలీ అదృశ్యం



రామరథం

టేక్మాల్(మెదక్): ఉత్తరప్రదేశ్ నుంచి కూలీ పనుల నిమిత్తం వచ్చిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండలంలోని చల్లపల్లి గ్రామంలో గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ మురళి తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన 16 మంది కూలీలంతా విష్ణువర్ధన్‌రెడ్డి కోళ్లఫాం వద్ద నివాసముంటూ చుట్టు పక్కల గ్రామాలకు కూలీ పనులకు వెళ్లేవారు. గత నెల 9న ఎలకుర్తి గ్రామానికి కూలీలంతా పని నిమిత్తం వెళ్లినా.. రామరథం(35)అనే వ్యక్తి అందరితో వెళ్లకుండా ఆలస్యంగా పనికి వెళ్తున్నానని చెప్పి కోళ్లఫాం నుంచి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టు పక్కల వెతికినా ఆచూకి లభించలేదు. అతని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసినా ఇంటికి తిరిగి రాలేదని తెలిపారన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ,అతను పసుపురంగు చొక్కా, యాష్ కలర్ షార్ట్ ధరించినట్లు ఎస్ఐ తెలిపారు.

◆ న్యాయం జరిగే వరకు ఉద్యమం

నర్సాపూర్: తమకు న్యాయం జరిగే వరకు తమ ఉద్యమం కొనసాగిస్తామని రైతులు తెలిపారు. తమ భూములు తీసుకొద్దని డిమాండ్ చేస్తూ రైతులు నర్సాపూర్‌లో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారం నాటికి 21వ రోజుకు చేరాయి. గురువారం దీక్షలో చిన్నచింతకుంట, చెన్నాపూర్ గ్రామాల రైతులు నర్సింహారెడ్డి, రాంకిషన్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, మైసగౌడ్, బాలయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు. కాల్వ కోసం భూమి సేకరణపై ప్రభుత్వం పునరాలోచించాలని వారు కోరారు.

◆ రుణమాఫీతో రైతులకు మేలు

రామాయంపేట(మెదక్): రుణమాఫీ కాంగ్రెస్‌తో సాధ్యమైందని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి రామచందర్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన రామాయంపేటలో మాట్లాడారు. గత ప్రభుత్వం రూ. లక్ష రుణమాఫీ ప్రకటించి సరిగా చేయకుండా ప్రజలను మోసగించిందని ఆరోపించారు. దేశ చరిత్రలో రూ. 2 లక్షల రుణమాఫీ గొప్ప విషయమని కొనియాడారు. ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. నాయకులు శ్రీధర్‌రెడ్డి, జహీరుద్దీన్, సిద్ధరాంలు, తౌర్యానాయక్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఆటో డ్రైవర్లకు పోలీసుల కౌన్సెలింగ్

తూప్రాన్: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ రంగాకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని ఆటో డ్రైవర్లకు గురువారం తన కార్యాలయంలో నిబంధనలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రతీ డ్రైవర్ ఆటోల్లో ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోవద్దన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదన్నారు. సీఐ రంగా కృష్ణ, ఎస్ఐ శివానందం, ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

◆ ఘనంగా బోనాలు

శివంపేట(నర్సాపూర్): మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో భక్తులు గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. ఉత్సవాల్లో మాజీ ఎంపీపీ హరికృష్ణ, కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ ప్లేట్ల అందజేత

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రానికి చెందిన జాల లక్ష్మయ్య, పద్మాబాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో జెడ్పీపాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణకు వంట సామగ్రి, విద్యార్థులకు 400 ప్లేట్లు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, ఎంపీడీఓ దామోదర్, ట్రస్ట్ అధ్యక్షుడు రవికుమార్, శ్యామ్‌కుమార్, హెచ్ఎం దీప్తారాథోడ్, పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.